సాక్షి ఏలూరు

ఆదివారం । 2 । జూలై । 2023



నిత్యాన్నదానానికి విరాళం

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు గొర్ల శ్యాంప్రసాద్ (ఏలూరు) రూ.1,11,116, బొర్రా ప్రసాద్ (ఉంగుటూరు మండలం గుళ్లపాడు) రూ.1,00,116లను విరాళంగా అందజేశారు.



సికిల్‌సెల్‌పై అవగాహన

బుట్టాయగూడెం(జీలుగుమిల్లి): జీలుగుమిల్లి పీహెచ్‌సీలో శనివారం సికిల్‌సెల్ అనీమియాపై డీఎంహెచ్‌ఓ ఆశ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

పారిజాతగిరి.. భక్తజన సిరి



జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెంలోని గోకుల తిరుమల పారిజాత గిరిలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు 108 ప్రదక్షిణలు చేసి స్వామిని దర్శించుకున్నారు.

న్యూస్‌రీల్

హాస్టళ్లను పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి



శనివారపుపేట హాస్టల్‌లో ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న న్యాయమూర్తి రమేష్

ఏలూరు (టూటౌన్): ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని గురుకుల పాఠశాలలు, ఎస్సీ హాస్టళ్లను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి.రమేష్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా శనివారపుపేటలోని బాలుర వసతి గృహాన్ని పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సేవలు, పరిశుభ్రతను పరిశీలించారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో చిల్డ్రన్ సూపరింటెండెంట్, సీడబ్ల్యూసీ సభ్యులు, విద్యాశాఖాధికారులు, జిల్లా ఉన్నతాధికారులతో సమీక్షించారు. అనంతరం వట్లూరు, పోలసానిపల్లి, ద్వారకాతిరుమల, కుమారదేవంలో బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలు, దేవరపల్లి మండలం చిన్నాయగూడెంలో సోషల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్‌ను సందర్శించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తంకుమార్, పోక్సో కోర్టు జడ్జి ఎస్.ఉమాసునంద, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.రాజేశ్వరి, జువైనల్ జస్టిస్ బోర్డు సభ్యులు, సీడబ్ల్యూసీ సభ్యులు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

రూ.2.21 కోట్ల పంటల బీమా మంజూరు

ఏలూరు (మెట్రో): జిల్లాలో ఖరీఫ్–2022కు సంబంధించి పత్తి, వరి సాగు చేసిన రైతులకు వైఎస్సార్ పంటల బీమా కింద రూ. 2,21,32,246 పరిహారం మంజూరైందని జిల్లా వ్యవసాయాధికారి వై.రామకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 12 మండలాల్లో 63 రైతు భరోసా కేంద్రాల పరిధిలో 3,161 మంది రైతులకు సంబంధించిన 7174.8 ఎకరాలకు బీమా మంజూరైందన్నారు. రైతుల జాబితాను ఆయా రైతు భరోసా కేంద్రాల వద్ద ప్రదర్శించామని, అభ్యంతరాలు ఉంటే ఈనెల 3వ తేదీలోపు సిబ్బందికి తెలియజేయాలని కోరారు.

ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడిగా గూడవల్లి



నియామక పత్రం అందిస్తున్న దృశ్యం

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఏలూరు జిల్లా అధ్యక్షుడిగా నగరానికి చెందిన గూడవల్లి శ్రీనివాస్ నియమితులయ్యారు. శనివారం మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కోన శ్రీనివాస్ నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. ఆర్యవైశ్య మహాసభ వేదికగా పేదలకు సేవా కార్యక్రమాలు చేసి ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటామన్నారు. శ్రీనివాస్‌ను కోన హనుమాన్, నంగులూరి సత్యనారాయణ అభినందించి సత్కరించారు.

ఆర్టీసీ స్థలాల లీజుకు టెండర్ల ఆహ్వానం

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లోని బస్ స్టేషన్లలో ఉన్న ఖాళీ స్థలాలను 15 ఏళ్లపాటు లీజుకు ఇచ్చేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రజా రవాణా అధికారులు ఎన్‌వీఆర్ వరప్రసాద్ (ఏలూరు), ఎ.వీరయ్యచౌదరి (పశ్చిమగోదావరి) సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఏలూరు జిల్లాలోని కలిదిండి, కైకలూరులో రెండేసి బిట్లు, ద్వారకా తిరుమల, కొయ్యలగూడెం, కామవరపుకోట బస్‌స్టేషన్లలో ఒక్కో బిట్టు, పశ్చిమగోదావరి జిల్లాలోని మార్టేరు, ఆకివీడు బస్‌స్టేషన్లు, భీమవరంలో స్టాఫ్ క్వార్టర్స్‌లో ఒక్కో బిట్టు లీజుకు ఇవ్వనున్నామని పేర్కొన్నారు. స్థలాల వివరాలు ఆర్టీసీ వెబ్‌సైట్‌లో పొందుపరిచామని తెలిపారు.

సంక్షేమానికి సురక్షా పథం

జగనన్న సురక్ష.. పేదలకు రక్ష

- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సురక్ష క్యాంపులు
- ఏలూరు జిల్లాలో 24 సచివాలయాలు.. 'పశ్చిమ'లో 53 సచివాలయాల్లో నిర్వహణ
- వేలాది ధ్రువీకరణ పత్రాల జారీ



తాడేపల్లిగూడెం మండలం చినతాడేపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ



దెందులూరు మండలం సోమవరప్పాడులో ధ్రువీకరణ పత్రం అందిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ, ఎమ్మెల్యే కొఠారు, కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

సాక్షి ప్రతినిధి, ఏలూరు : ప్రజాసమస్యల సత్వర పరిష్కారం.. ప్రజల్లో సంతృప్తి స్థాయిని పెంచడం.. అర్హులైన ప్రతిఒక్కరికీ నూరు శాతం సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా సచివాలయాల వారీగా క్యాంపుల నిర్వహణ ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో శనివారం ప్రారంభమైంది. గతనెల 23 నుంచి ఈనెల 23 వరకు నెలరోజులపాటు జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అనుబంధంగా జగ నన్న సురక్షను నిర్వహిస్తున్నారు. ఏలూరు జిల్లాలో 24 మండలాల్లోని 25 గ్రామ సచివాలయాల పరిధిలో, పశ్చిమ గోదావరి జిల్లాలో 53 సచివాలయాల పరిధిలో తొలిరోజు క్యాంపులు నిర్వహించారు. అన్ని నియోజకవర్గాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

11 రకాల సేవలు ఉచితం : జగనన్న సురక్షలో కుల, ఆదాయ, వివాహ, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్‌కు మొబైల్ నంబర్ అనుసంధానం, మ్యూటేషన్ లావాదేవీలు, ఫ్యామిలీ మెంబర్ల సర్టిఫికెట్, పంట సాగుహక్కు పత్రం, కొత్త రేషన్ కార్డులు, హౌస్ హోల్డింగ్ మ్యాప్ వంటి 11 రకాల సేవలను ఉచితంగా అందిస్తున్నారు. ఏలూరు జిల్లాలో 438 మంది వలంటీర్లు 24,852 ఇళ్ల వివరాలను సర్వే చేశారు. సురక్ష క్యాంపుల్లో 8,351 దరఖాస్తులు అందగా వాటిలో 6,823 అక్కడికక్కడే పరిష్కరించి మిగిలిన 1,528 దరఖాస్తులను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించేలా చర్యలు తీసుకున్నారు.

చురుగ్గా సర్వే : పశ్చిమగోదావరి జిల్లాలోని 20 మండలాల్లో 159 సచివాలయాలో సర్వే ప్రారంభించారు. జిల్లావ్యాప్తంగా 500 మంది వలంటీర్లు ఆరు లక్షల కుటుంబాలకు గాను లక్ష కుటుంబాల్లో జగనన్న సురక్ష సర్వే పూర్తిచేశారు. తొలిరోజు 53 సచివాలయాల పరిధిలో 17,162 విజ్ఞప్తులు అందగా వీటిలో 14,007 పూర్తి చేశారు.

ఏలూరు జిల్లాలో..

- చింతలపూడి మండలం వెంకటాద్రిగూడెంలో జగనన్న సురక్ష క్యాంపులో ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా పాల్గొన్నారు.
- కైకలూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని కొట్టాడ, తాళ్లపాలెం, అయ్యవారి రుద్రవరం, పెదగొన్నూరు గ్రామాల్లో కార్యక్రమాలకు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ హాజరయ్యారు.
- నూజివీడు మండలం వెంకటాద్రిపురంలో, ఆగిరిపల్లి మండలం చిన్న ఆగిరిపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే మేకా వెంకటప్రతాప అప్పారావు పాల్గొన్నారు.
- బుట్టాయగూడెం మండలం అంతర్వేది గూడెం గ్రామంలో ఎమ్మెల్యే తెల్లం బాలరాజు హాజరయ్యారు.
- ఉంగుటూరు మండలం గోపీనాథపట్నంలో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు.

నాలుగు రోజుల్లోనే కులధ్రువీకరణ పత్రం



బుట్టాయగూడెం : ఈ ఫోటోలో కనిపిస్తున్న వ్యక్తి పేరు కొమరం దుర్గారావు. ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలం మారుమూల గ్రామమైన కాకులవారిగూడేనికి చెందిన ఇతను గిరిజన తెగలకు చెందిన వ్యక్తి. తన కుమారుడు ఐటీఐ చదివేందుకు కుల ధ్రువీకరణ పత్రం అవసరం కాగా పనిమానుకుని మండల కేంద్రమైన బుట్టాయగూడెం వెళ్లి దరఖాస్తు చేసుకునేందుకు ప్రయత్నించాడు. నాలుగు రోజుల క్రితం జగనన్న సురక్ష పథకంలో భాగంగా తన ఇంటికి వెళ్లిన వలంటీర్లు కుల ధ్రువీకరణ పత్రం అవసరమని గుర్తించి దరఖాస్తు చేయించారు. శనివారం జగనన్న సురక్ష క్యాంపులో దుర్గారావుకు ఆ పత్రాన్ని అందజేశారు. దీంతో దుర్గారావు చెప్పలేని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కుల ధ్రువీకరణ పత్రం పొందాలంటే నెలలు పట్టేదని, నాలుగు రోజుల్లోనే పత్రాలు తన చేతికి రావడం ఆశ్చర్యంగా ఉందని దుర్గారావు తెలిపాడు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

దెందులూరు: సమస్యల పరిష్కారం, అభివృద్ధి, సంక్షేమం నూరుశాతం ప్రతిఒక్కరికీ అందించడమే జగనన్న సురక్ష పథకం లక్ష్యమని కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అన్నారు. శనివారం సోమవరప్పాడులో దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అధ్యక్షతన జగనన్న సురక్ష క్యాంపుల ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. షెడ్యూల్ ప్రకారం ప్రతి గ్రామంలో జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహిస్తారన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రతిఒక్కరూ సంతోషంగా ఉండాలన్నది ముఖ్యమంత్రి అభిమతమన్నారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ నియోజకవర్గంలో 170 రోజులు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తి చేశామన్నారు. 91 శాతం కుటుంబాలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. తమ నియోజకవర్గంలో రహదారులతో పాటు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి యుద్ధప్రాతిపదికన నిధులు మంజూరు చేస్తున్నారని కృతజ్ఞతలు తెలిపారు. ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, జెడ్పీ వైస్ చైర్మన్ పి.విజయ్‌బాబు, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, ఎంపీపీలు బొమ్మనబోయిన సుమలత, బత్తిన రత్నకుమారి, పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్ర, సర్పంచ్ సరిగే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వంద జన్మలెత్తినా సీఎం జగన్ స్థాయిని చేరుకోలేవు

పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ధ్వజం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం(ప్రకాశం చౌక్): పవన్ కళ్యాణ్ వంద జన్మలెత్తినా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్థాయికి చేరుకోలేడని భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ స్పష్టం చేశారు. భీమవరం సభలో పవన్ కళ్యాణ్ సీఎం జగన్‌ని ఉద్దేశించి ఆయన చేయి చూపుతూ మాట్లాడతారంటూ ఇమిటేట్ చేసే ప్రయత్నం చేశాడని, ముఖ్యమంత్రిని ఇమిటేట్ చేసే అర్హత పవన్‌కు లేదని చెప్పారు. భీమవరం సభలో పవన్‌కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జనసేన జనాన్ని మోసగించే ప్యాకేజీ పార్టీ అని, చంద్రబాబు, పవన్ తోడు దొంగలని విమర్శించారు.

బాబులో భగత్‌సింగ్‌ను చూస్తున్నావా..

రైతులు, మహిళలు, యువతను, అన్నిరంగాల వారిని దారుణంగా మోసం చేసిన చంద్రబాబు నీకు ఎలా కనిపిస్తున్నాడు.. ఒక గాంధీజీలా.. ఒక పుచ్చలపల్లి సుందరయ్యలా.. ఒక తరిమెల నాగిరెడ్డిలా కనిపిస్తున్నాడా అని ఎమ్మెల్యే గ్రంధి పవన్‌నుద్దేశించి ప్రశ్నించారు. చంద్రబాబును ఒక భగత్‌సింగ్ అని చెప్పే దమ్ము పవన్ కళ్యాణ్‌కు ఉందా అని నిలదీశారు. బాబుతో కలిసి పవన్ ఎందుకు ప్రయాణిస్తున్నాడనే విషయంపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలన్నారు. కనీసం జనసేన కేడర్‌కైనా సమాధానం చెప్పాలన్నారు. మీరిద్దరూ తోడు దొంగలు.. ఇప్పటికైనా మీ ముసుగులు తొలగించండి అని ధ్వజమెత్తారు.

99.5 శాతం అమలైన మేనిఫెస్టో హామీలు

సీఎం జగన్ వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావిస్తున్నారని గ్రంధి చెప్పారు. దానిని చిత్తశుద్ధిగా అమలు చేస్తూ ఇప్పటికే 99.5 శాతం హామీలు నెరవేర్చారన్నారు.

పేదలకు మేలు జరిగితే పవన్‌కు ఉక్రోషమా..

రాష్ట్రంలో పేదలకు మేలు జరిగితే పవన్‌కు ఉక్రోషం, కడుపు మంట ఎందుకని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ప్రజలు కూడా ప్రతిపక్షాల ఆపసోపాలపై ఇదే అభిప్రాయంతో ఉన్నారన్నారు. వృద్ధులకు పింఛన్లు ఠంచనుగా వస్తుంటే తట్టుకోలేరు.. మహిళలకు చేయూత, చేదోడు, ఆసరా, అమ్మఒడి వస్తుంటే ఈ బాబు, పవన్‌లు జీర్ణించుకోలేకపోతున్నారు.. పేదలకు ఇళ్ల స్థలాలిస్తుంటే కోర్టులకెళ్లి మరీ అడ్డంపడతారు.. దీనిని బట్టి ప్రతిపక్షంగా వీరు ఏవిధంగా వ్యవహరిస్తున్నారనేది ప్రజలు అర్థం చేసుకుంటున్నారని చెప్పారు.

అమరావతిలో భూదందా నడపలేదా..

మీరంతా కుమ్మక్కై అమరావతి ప్రాంతంలోనే రాజధాని వస్తుందని లీకులిచ్చి ఒక సామాజిక వర్గానికి కొమ్ముకాసి భూముల దందా నడపలేదా అని పవన్‌ను గ్రంధి ప్రశ్నించారు. అమరావతి ప్రాంతంలో తమ ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలిస్తుంటే చంద్రబాబు తన తాబేదారులతో కోర్టుల్లో కేసులు వేయించాడని.. అప్పుడు పవన్ ఎందుకు ప్రశ్నించలేదని మండిపడ్డారు.

బాబు మోసాలపై ప్రశ్నించరా..

చంద్రబాబు 2014 నుంచి 2019 వరకు అధికారంలో ఉన్నప్పుడు రైతులకు సంబంధించి రుణమాఫీ చేస్తానని చేయకుండా మోసం చేశాడని.. ప్రశ్నించడానికే రాజకీయాల్లోకి వచ్చానన్న నీ నోరు అప్పుడు ఎందుకు పడిపోయిందని పవన్‌ను గ్రంధి ప్రశ్నించారు. ఈ రోజు రైతులు గిట్టుబాటు ధరల విషయంలోను, ధాన్యం కొనుగోళ్లలోనూ ఆనందంగా ఉన్నారని చెప్పారు.

ప్రశాంతంగా ఓపెన్ స్కూల్ పరీక్షలు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం (ఓపెన్ స్కూల్) ఆధ్వర్యంలో టెన్త్, ఇంటర్ కోర్సుల సప్లిమెంటరీ పరీక్షలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. టెన్త్ సాంకేతిక పరిజ్ఞానం పరీక్షకు 573 మందికి 463 మంది, ఇంటర్ భౌతిక శాస్త్రం పరీక్షకు 250 మందికి 213 మంది, రాజనీతి శాస్త్రం పరీక్షకు 223 మందికి 193 మంది హాజరయ్యారు. మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, హైపవర్ కమిటీ, డీఈసీ కమిటీలు తొమ్మిది కేంద్రాల్లో తనిఖీలు చేశాయి. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగలేదని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్‌వీ రవిసాగర్ తెలిపారు.

● ఆనందమని'పింఛెన్'



ఏలూరులో కత్తి నాగేశ్వరరావుకు పింఛన్ అందిస్తున్న వలంటీర్ డి.లక్ష్మి



అత్తిలి మండలం ఈడూరులో వృద్ధుడికి పెన్షన్ అందిస్తున్న దృశ్యం

ఒకటో తారీఖున వేకువజామునే పింఛన్ల పండుగ మొదలైంది. ఏలూరు జిల్లాలో తొలిరోజు శనివారం 87.50 శాతం వైఎస్సార్ పెన్షన్ కానుకను పంపిణీ చేశారు. 2,67,324 మంది లబ్ధిదారులకు రూ.74 కోట్లు అందించాల్సి ఉండగా 2,33,921 మందికి రూ.64.81 కోట్లు పంపిణీ చేశారు.

- ఏలూరు మెట్రో

ఆలయ భూముల్లో ఆక్రమణలు తొలగిస్తాం

ఎండోమెంట్ ఏసీ రంగారావు



ఆగిరిపల్లి(నూజివీడు): ఆగిరిపల్లిలోని శోభనాచల వ్యాఘ్రలక్ష్మీ నరసింహస్వామి ఆలయ భూముల్లో నిర్మించిన ఆక్రమిత కట్టడాలను తొలగించాలని ఎండోమెంట్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్టు దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సీహెచ్ రంగారావు తెలిపారు. స్థానిక ఆలయ ఈఓ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కార్యాలయంలో అమ్మ వారిగూడెం రోడ్డులోని పార్వతీ తిప్పపై ఆల య భూముల్లో శాశ్వత , తాత్కాలిక నిర్మాణాలకు సంబంధించి 21 మందిపై ట్రిబ్యునల్‌లో ఫిర్యాదు చేయగా, గత నెల 26న ఆక్రమణలను తొలగించాల్సిందిగా తీర్పు వచ్చిందన్నారు. ఈ మేరకు వారం రోజుల్లో నోటీసులు జారీ చేస్తామన్నారు. అలాగే మరికొందరు అక్రమ నిర్మాణాలు చేపట్టిన దృష్ట్యా వారిని కూడా గుర్తించి నివేదికను ట్రిబ్యునల్‌కు పంపుతామన్నారు.

కొల్లేరు పరిరక్షణ అందరి బాధ్యత



పల్లెవాడలో అభయారణ్య పరిధిని పరిశీలిస్తున్న సీసీఎఫ్ శర్వాణన్

కైకలూరు: కొల్లేరు పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా ఉండాలని అటవీశాఖ రాజమండ్రి చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు శర్వాణన్ అన్నారు. కైకలూరు మండలం పందిరిపల్లిగూడెం, పల్లెవాడ గ్రామాల్లో కొల్లేరు ప్రాంతాలు, సర్కారు కాల్వపై వంతెన నిర్మాణాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఇటీవల సర్కారు కాల్వపై నిర్మించిన వంతెనపై వాహనాల రాకపోకల వల్ల పక్షులకు అంతరాయం కలుగుతుందని కాకినాడకు చెందిన వ్యక్తి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో సీసీఎఫ్ వంతెన విస్తీర్ణం, పొడవు, ఎటువంటి వాహనాలు వెళ్లే అవకాశం ఉందనే విషయాలను అటవీ అధికారుల నుంచి తెలుసుకున్నారు. కొల్లేరు అభయారణ్యం పక్షి జాతులకు ఆవాసంగా ఉందని, దానిని పరిరక్షించాలన్నారు. కై కలూరు, ఏలూరు ఫారెస్టు రేంజర్లు జె.శ్రీనివాస్, కుమార్, డీఆర్వో జయప్రకాష్, ఫారెస్టు సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ తవ్వకాలను ఉపేక్షించం

ఏలూరు రూరల్: కొల్లేరు అభయారణ్యంలో అక్రమ తవ్వకాలను ఉపేక్షించేది లేదని చీఫ్ కన్జర్వేటివ్ ఆఫ్ ఫారెస్ట్ అధికారి శర్వాణన్ హెచ్చరించారు. శనివారం ఆయన కొల్లేరులో అక్రమ తవ్వకాలు పరిశీలించారు. శ్రీపర్రు, మానూరు, మణుగూరు, కొల్లేటికోట, పైడిచింతపాడు, ప్రత్తికోళ్లలంక, కొక్కిరాయిలంక తదితర ప్రాంతాల్లో చెరువులను పరిశీలించారు. అక్రమార్కులపై తీసుకున్న చర్యలపై కైకలూరు, ఏలూరు రేంజర్లు ఎస్వీకే కుమార్, జె.శ్రీనివాస్‌ను వివరణ అడిగారు. అభయారణ్యంలో చెరువులు తవ్వే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ తవ్వకాలపై ప్రభుత్వం సీరియస్‌గా ఉందన్నారు. అక్రమార్కులకు సహకరించే అటవీశాఖ సిబ్బందిపై సైతం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ రేంజ్ ఆఫీసర్ శ్రీరామారావు ఉన్నారు.



పోటీలో తలపడుతున్న బాలుర జట్లు

ముగిసిన లీగ్ కం నాకౌట్ పోటీలు

నూజివీడు: పట్టణంలోని డీఏఆర్ కళాశాలలో నిర్వహిస్తున్న జాదం రామచంద్రరావు ఎనిమిదో అంతర్ జిల్లా బాలబాలికల జూనియర్ బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో భాగంగా శనివారం లీగ్ కం నాకౌట్ దశ పోటీలు ముగిశాయి. పలు జట్ల మధ్య పోటీలు హోరాహోరీగా సాగాయి. డేఅండ్ నైట్ నిర్వహిస్తున్న ఈ మ్యాచ్‌లను పట్టణ ప్రజలు, బాస్కెట్‌బాల్ క్రీడాభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి తిలకిస్తున్నారు. పలు జట్ల మధ్య మ్యాచ్‌లు ఆసక్తికరంగా సాగగా, మరికొన్ని జట్ల మధ్య ఏకపక్షంగా సాగాయి. సెమీఫైనల్స్, ఫైనల్స్ మ్యాచ్‌లతో పాటు మూడు, నాలుగు స్థానాలకు మ్యాచ్‌లను ఆదివారం నిర్వహించనున్నారు.





లింగపాలెం : ధర్మాజీగూడెంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఓ మహిళకు సంక్షేమ పథకాల వల్ల కలిగిన లబ్ధిని వివరిస్తున్న చింతలపూడి ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా

కొయ్యలగూడెం : మంగపతిదేవిపేటలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మహిళకు బ్రోచర్ అందిస్తూ సంక్షేమ పథకాలను వివరిస్తున్న పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

శ్రీవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

ద్వారకాతిరుమల: ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల చినవెంకన్న ఆలయాన్ని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి.రమేష్ శనివారం సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ముందుగా దేవస్థానం అధికారులు, అర్చకులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన స్వామి, అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో అర్చకులు, పండితులు ఆయనకు శ్రీవారి శేషవస్త్రాన్ని కప్పి, వేద ఆశీర్వచనాన్ని పలుకగా, ఆలయ ఏఈఓ పి.నటరాజారావు స్వామివారి మెమెంటో, ప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట భీమడోలు కోర్టు న్యాయమూర్తి ఆదిత్య రిషిక్, తహసీల్దార్ సతీష్, ఎస్సై టి.సుధీర్ తదితరులున్నారు.



శ్రీవారి ఆలయంలో హైకోర్టు న్యాయమూర్తి రమేష్‌కు స్వామివారి మెమెంటో అందజేస్తున్న ఆలయ ఏఈఓ నటరాజారావు



శ్రీవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న సాయిప్రసాద్

శ్రీవారిని దర్శించిన ఈసీ జాయింట్ సెక్రటరీ

ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల చినవెంకన్న ఆలయాన్ని రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ జాయింట్ సెక్రటరీ జీవీ సాయిప్రసాద్ శనివారం సందర్శించారు. కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసిన ఆయనకు దేవస్థానం అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన స్వామి, అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో పండితులు ఆయనకు వేద ఆశీర్వచనాన్ని పలికి, శ్రీవారి మెమెంటో, ప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట ద్వారకాతిరుమల తహసీల్దార్ పొట్టూరి సతీష్ తదితరులున్నారు.

గురుకుల కళాశాలను తనిఖీ చేసిన హైకోర్టు జడ్జి

ద్వారకాతిరుమల : స్థానిక వసంత్‌నగర్ కాలనీలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల కళాశాలను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి.రమేష్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలకు విచ్చేసిన ఆయన ముందుగా తరగతి గదులను సందర్శించి విద్యార్థినులతో మాట్లాడారు. కళాశాలలో అందుతున్న విద్య, వసతి సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం వంటశాలను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అలాగే హాస్టల్‌లోని వసతి గదులను, పారిశుధ్యాన్ని తనిఖీ చేశారు. ఆయన వెంట జిల్లా జడ్జి పురుషోత్తం, భీమడోలు కోర్టు న్యాయమూర్తి ఆదిత్య రిషిక్, స్థానిక తహసీల్దార్ పొట్టూరి సతీష్, ఎస్సై టి.సుధీర్ తదితరులున్నారు.



గురుకుల కళాశాలలో వండిన ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రమేష్

వరదలకు ముందే సన్నద్ధం

కుక్కునూరు: గోదావరి వరదల వల్ల తలెత్తే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రెవెన్యూ యంత్రాంగం ముందస్తు సన్నాహాలు చేస్తోంది. గత ఏడాది జూలైలో భద్రాచలం వద్ద రికార్డు స్థాయిలో 71.3 అడుగులు నీటిమట్టం నమోదై ఒక్కసారిగా వరద రావడంతో పునరావాస కేంద్రాలలో తలదాచుకున్న నిర్వాసితులకు నిత్యావసరాలు పంపిణీలో తీవ్ర జాప్యం జరిగి ఇబ్బందులు పడ్డారు. దీంతో ఈ ఏడాది అటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే మండలంలో 21 సురక్షిత ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో బియ్యం, కందిపప్పు వంటి నిత్యావసరాలను చేరవేశారు. ఇంకా చేపట్టాల్సిన పనులపై ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నట్టు తహసీల్దార్ డీ ఎల్ ప్రమద్వర చెప్పారు.



గత ఏడాది వరదకు మునిగిన కుక్కునూరు గ్రామం (ఫైల్)

తెలంగాణ మద్యం స్వాధీనం

నూజివీడు: సుంకొల్లులో మహిళ నుంచి 105 తెలంగాణ మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్సై తలారి రామకృష్ణ చెప్పారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తమకు అందిన సమాచారం మేరకు రూరల్ ఎస్సై తన సిబ్బందితో శనివారం గ్రామంలో తనిఖీలు నిర్వహించారు. కొనకళ్ల సీతమ్మ అనే వృద్ధురాలి ఇంటి వద్ద 105 తెలంగాణ మద్యం సీసాలను ఉండటాన్ని గమనించి వెంటనే వాటిని స్వాధీనం చేసుకుని వృద్ధురాలిని అదుపులోకి తీసుకున్నారు. వీటి విలువ రూ.17వేలు ఉంటుందని, నిందితురాలిపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ తెలిపారు.



సుంకొల్లులో స్వాధీనం చేసుకున్న తెలంగాణ మద్యం సీసాలు

వ్యక్తి అరెస్టు, 20 లీటర్ల సారా స్వాధీనం

ఆగిరిపల్లి (నూజివీడు): ఆగిరిపల్లి మండలం శోభనాపురంలో ఎస్సై నంబూరి చంటిబాబు తన సిబ్బందితో శనివారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో గ్రామంలో సారా తయారు చేస్తున్న ఎస్‌పే పేటకు చెందిన పామర్తి పంగిడయ్యను అరెస్టు చేసి, అతని నుంచి 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. అలాగే 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. నిందతుడిని నూజివీడు కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు.

ELURU URBAN DEVELOPMENT AUTHORITY
e-PROCUREMENT TENDER NOTICE No: 01 /EUDA General / 2023-24
DATED : 01.07.2023.

The Vice Chairman, Eluru Urban Development Authority invites tenders from interested, eligible bidders for " **Developmentof Hardscape and Softscape to Open space LP No 214/82 in Dondapadu area in 26th division in Eluru, Development of Open Space LP No 57/89 at 7th ward in Tanuku Municipality in Tanuku and Beautification of Junction at Gandhi Maidanam Junctuion in Eluru"** Total No's of works is 3 with an amount of **Rs.64.00 Lakhs.**

Tender schedules are available on e-procurement market place from 01.07.2023. Last date of receipt of tenders is 12.07.2023.Further details can be seen at e - procurement market place at **www.apeprocurement. gov.in** or contact Vice Chairman, Eluru Urban Development Authority, Eluru, Eluru District.

Vice Chariman,
Eluru Urban Development Authority

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయము
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

రి.క.నెం.సి1/02/2023, తేది.01.07.2023

ప్రకటన

పోలవరం ప్రాజెక్టు నిర్మాణము నందు ముంపునకు గురి అగుచున్న నిర్వాసితులకు గృహవసతి కల్పించే అవసరం నిమిత్తం య.150.00 సెంట్లు భూమి కావలసియున్నది. కావున ఈ క్రింది ఉదహరించిన గ్రామ రైతులు వారికి హక్కు గల భూములను ప్రభుత్వమునకు ఇచ్చుటకు సమ్మతించుచూ ముందుకు వచ్చిన రైతులు, వారికి గల భూహక్కు పత్రములతో సదరు గ్రామ సచివాలయములలో సంబంధిత గ్రామ రెవిన్యూ అధికారి వారికి / సర్వేయరు గార్కి గాని ఈ నోటీసు ప్రచురణ జరిగిన తేదీ నుండి ఏడురోజులులో అనగా ది.09.07.2023లోగా అందించవలసినదిగా కోరడమైనది.

1. తాడువాయి 2. మైసన్నగూడెం 3. పుల్లిపూడి 4. పెద్దిపల్లి 5. అక్కంపేట 6. రామచర్లగూడెం 7. శ్రీనివాసాపురం

సం/- ఎస్. సరళవందనం. ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ),
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

PLOT FOR SALE

■ ఏలూరు - సత్రంపాడు అడ్డరోడ్డు హోండాషోరూంవీధి, ఎస్.వి.ఎస్ సిమెంట్ షాపు ఎదురుగా, 600 చ॥గ॥ స్థలం అమ్మకమునకు కలదు. సంప్ర: 63028 93957 [P-1233583]

■ ఏలూరు ఎస్. ఆర్. పేట మోర్ మార్కెట్ దగ్గరలో 207చ॥గ॥ స్థలం తూర్పు ఫేసింగ్ అమ్మకంనకు కలదు. సంప్ర: 99666 25349 [P-937]

■ ఏలూరు కొత్తపేట నబ్బువరపువారి వీధిలో శ్రీ హరిహర నిలయం న్యూ అపార్ట్‌మెంట్స్‌లో రెడీ టూ ఆక్యుపై ఈస్ట్ & వెస్ట్ ఫేస్ 3 BHK Flats 1438 Sft 42 Lakh అమ్మబడును. ఫోన్ : 94901 72062 [V-1975]

HOUSE FOR SALE

■ ఏలూరు శ్రీబాలాజీ హౌసింగ్ సొసైటి. పోలీస్ కాలని దగ్గరలోని Duplex Houses, North, West Facing, క్లియర్ టైటిల్‌తో అమ్మకంనకు కలవు. సంప్ర: 95535 11126 [P-938]

LAND FOR SALE

■ చొదిమెళ్ళ సచివాలయం దగ్గర DTCP లేఔట్‌లో 153 చ॥గ॥లో న్యూ బిల్డింగ్ అమ్మకమునకు కలదు. సంప్ర: 9949484286, 8341846656. [C-785785]

■ అతి తక్కువ పెట్టుబడి ఆదాయం పెద్ద మొత్తంలో నవ్యసాయి ప్రాజెక్ట్స్ ప్రై.లి., ఎర్రచందనం వ్యవసాయ క్షేత్రం ISO 9001:2015 సర్టిఫైడ్ గజం రూ.749/- మాత్రమే. సెం.భూమి రూ.30000/- సంప్రదించండి : 62815 37475, 96525 98575. [P-1167019]

TO - LET

■ భీమడోలు జంక్షన్ లో క్రొత్తగా నిర్మించిన పడమట ఫేసింగ్ కల్గి 750sft 1st ఫ్లోర్ కమర్షియల్ షాప్ అద్దెకు కలదు. సంప్ర: 9912748899 [P-1214595]

■ ఏలూరు కట్టా సుబ్బారావు తోటలో సెయింట్ ఆన్స్ కాలేజ్ దగ్గర 3స్టేర్ బిల్డింగ్ (ఒక్కొక్క ఫ్లోర్ 1800sft) హాస్టల్స్, ఆఫీస్‌లు, స్కూల్స్‌కు, ఫంక్షన్ హాల్స్‌కు అన్నివసతులతో అద్దెకు కలదు. సంప్ర: 93926 33336 [P-77]

■ ఏలూరు ఆర్.ఆర్.పేట ఎదురుగా ఆంధ్ర డయోగ్నోస్టిక్స్ సెంటర్ కమర్షియల్ స్పేస్ మరియు 2BHK ఫ్లాట్స్ అద్దెకు కలవు. ఏలూరు తూర్పు వీధి ఎదురుగా ఏడుగోరిల సెంటర్ దగ్గరలో 2BHK ఫ్లాట్స్ అద్దెకు కలదు. సంప్ర: 99666 25349 [P-939]

LEASE / SALE

■ పౌడర్ కోటింగ్ ఫర్నిచర్ ఇండస్ట్రీ (మంచి రన్నింగ్ కండీషన్‌లో వున్న) లీజుకు గాని అమ్మకమునకు గాని కలదు. సెల్ : 9885564599 [G-209]

■ సత్తెనపల్లి 10 Km దూరంలో అన్ని వసతులతో సిద్ధంగా ఉన్న 10 ఎకరాలలో చేపల చెరువుకు లీజుకు ఇవ్వబడును. 9948356460, 8309674662 [G-787693]

PENT HOUSE FOR SALE

■ ఏలూరు నగరం, అశోక్‌నగర్‌లో గల 2 బెడ్ రూమ్ పెంట్ హౌస్ అమ్మకంనకు కలదు. ఫోన్ : 98481 26426, 83281 00912 [V-1978]

BULDING FOR SALE

■ భీమవరం బ్యాంకు కాలనీలలో 137 చ॥గ॥ డబుల్ స్టేర్ బిల్డింగ్ , డబుల్ బెడ్‌రూమ్ అన్ని వసతులతో కారు పార్కింగ్‌తో అమ్మకం. నో బ్రోకర్స్ సంప్ర: 98491 60007 [P-1167861]

Services

GOLD FINANCE

■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువు తోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 [R-5963]

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299 [B-2363]

BUSINESS OFFER

■ మీ సొంత ఊరిలో పౌల్ట్రీ ఫీడ్ సప్లిమెంట్ ఔట్‌లెట్ ఇవ్వబడును. ఒక సంవత్సరం అగ్రిమెంట్. రెంట్, మెయింటనెన్స్ ఇవ్వబడును. సెల్: 87126 14465. [NA-5728]

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్ పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. ఫోన్:9310515624, 8800496710. [DA-37247]

Wanted

■ ఏలూరు కోశిల ఆటో ఏజన్సీస్, హీరో స్పేర్ పార్ట్స్ అథరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్-2, Q:- టూ వీలర్స్ స్పేర్స్‌లో అనుభవం,బిల్లింగ్ ఆపరేటర్స్-2, Q:- M.S.Excel, హెల్పర్స్ -4, Q:- 10th సెల్ : 90320 69562 [P-1167038]

■ శ్రీ పాండురంగ మెగా ఐస్‌క్రీమ్ పార్లర్ (జ్యూస్ షాపు) లో ప.గో.జిల్లా, పాలకొల్లు టౌన్‌లో పనికి హెల్పర్స్ యువకులు కావలెను. వయస్సు 30 సం॥లోపు జీతం, వసతి+భోజనం +టిఫిన్ +టి ఫ్రీ. సంప్ర: 9848621376 [P-1233350]

■ భీమవరం లోని ప్రముఖ పెట్రోలు బంకులో పనిచేయుటకు సూపర్ వైజర్స్, పంప్ బాయ్స్ కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. సంప్ర: 98481 32896 [P-932]

■ CCTV కెమెరాల కంపెనీలో పనిచేయుటకు ITI / DEGREE / ELECTRICAL WORK అనుభవం ఉన్నవారు కావలెను. వసతి సదుపాయం కలదు. సంప్ర: 99120 99988, 92900 92532 [P-1167047]

■ ప్రముఖుల ఇళ్ళ వద్దనే ఉండి వృద్ధులను, బెడ్ పేషెంట్లను చూసుకొనుటకు M/F కేర్ టేకర్స్, ఆయాలు, నర్సులు కావలెను. జీతం 14-20K, వసతి + భోజనం, VJA ✆ 91608 35559, 78158 35561 [B-183]

■ పిల్లల ఇంటివద్దనే ఉండి ఇంటిపని, వంటపని లేదా చిన్నపిల్లలను చూసుకొనుటకు ఆయాలు, బేబి కేర్‌టేకర్స్ అనుభవం గల వారు కావలెను. మంచిజీతం ✆ 78158 35561 / 91608 35559 [B-210]

■ Sri Handlooms లో జాబ్ చేయడానికి 10 మంది స్టాఫ్ కావలెను. Qly. 10th Above గుడ్ శాలరీ. సంప్ర॥ ✆ 93460 52101 [O-787219]

■ గుంటూరు సమీపములో గల ఆఫీసులో ఉండి పనిచేయుటకు టైపింగ్, డ్రైవింగ్ చేయగల జూనియర్ లాయర్లు & కనీసం 10th చదివిన డ్రైవర్లు కావలెను. ✆ 7207007725 / 9666114383 [G-781708]

■ మా యొక్క ప్రముఖ సంస్థకు మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. కాల్ చేయండి. 95736 38520, 90596 38520. [M-1221332]

■ ఏలూరు ఫంక్షన్ హాల్‌లో సూపర్ వైజర్‌గా పనిచేయుటకు 25సం.లోపు చురుకైన స్త్రీ కావలెను. Q:10th P/F, జీతం: 6వేలు, సంప్రదించండి: 9550498997. [T-1191452]

■ ఏలూరు ఫంక్షన్ హాల్‌లో శుభ్రం చేయుటకు 35 సం.లు గల స్త్రీ కావలెను. వచ్చి వెళ్లినా లేదా అక్కడే ఉండి శుభ్రం చేసిన పరవాలేదు. ✆ 9550498997. [T-1191451]

■ అంజన్న హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవచేయుటకు Exp. స్త్రీ/పు/నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 26,000/- వరకు ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. ఫోన్ : 9966568882, 9963489661. [HA-307]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-788703]

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి+భోజనం, జీ: 18K హైదరాబాద్ : 9640258899, విజయవాడ: 9640648899 [HA-337]

■ కష్టపడేటి కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి M/F ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 12000-35000/-, ఫ్రీ రూమ్+భోజనం. Hyd. ఫోన్ : 8919613984. [HA-367]

■ 10th/ఇంటర్ ఆపై చదివిన చురుకయిన ఏ బాదరబందీ లేని యువతి హైదరాబాద్‌లోని విద్యావేత్తకు పర్సనల్ సెక్రటరీగా (పర్మినెంట్ పోస్ట్) కావలెను. ఉచిత వసతి భోజనం మంచి శాలరీ.9985187777 [H-780833]

■ బ్యాంక్‌లలో (ఆఫీస్ వర్క్స్) పర్మినెంట్‌గా Q: 10th- డిగ్రీ జీ॥ 26,000/- కం॥ ఆపరేటర్స్, క్లర్క్స్, అటెండర్స్, ఆఫీస్ అసిస్టెంట్స్, అకౌంటెంట్స్, క్యాషియర్స్ @Ph: 8332809093 [H-189352]

■ హైదరాబాద్‌లో ఇంటి పని, వంట పని మరియు పిల్లలను చూసుకొనుటకు, పేషెంట్ కేర్‌కు 45 సం.లోపు ఆడ వారు కావలెను. జీతం: 15-25,000/- రూం+ భోజన వసతి కలదు. ✆ 73864 44217, 96661 28467 [B-786360]

■ Wanted Exp, Qua Regular Physics -1 post (30k pm), IIT Chemistry -1 post (32k pm) with free food & accom. Contact: 9490551116 9319979999 St.Antonys high school, Porumamilla, YSR Kadapa (district). [C-1161050]